News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :318 | ఖమ్మం | సోమవారం డిసెంబర్ 29, 2025 | CK NEWS | పేజీలు : 08


Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## నేడు అసెంబ్లీకి కేసీఆర్



- ముఖ్య నేతలతో భారాస అధినేత భేటీ
- అసెంబ్లీ నేపథ్యంలో దిశానిర్దేశం
- పాలమూరు-రంగారెడ్డి పథకంపై పోరాటానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు
- ప్రభుత్వ ఎజెండాను బట్టి వ్యూహం రచించాలని పార్టీ నేతలకు సూచన

శాసనసభ సమావేశాల తొలిరోజు సోమవారం భారాస అధినేత, ప్రతిపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతా రు. ఇందుకోసం ఆదివారం సాయంత్రమే ఎర్రవెల్లి నుంచి హైదరాబాద్‌లోని తన నివాసానికి ఆయన చేరుకున్నారు. ఈ సమావేశాల్లో సభలో నదీ జలాలపై ప్రధానంగా చర్చ జరగనున్న నేపథ్యంలో.. కేసీఆర్‌తో ఆదివారం మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు సమావేశమయ్యారు. సమావేశాల్లో భారాస అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ తరఫున లేవనెత్తాల్సిన అంశాలు, ఇవ్వాల్సిన వివరణలు, ఎదుర్కోవాల్సిన తీరుతెన్నులపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు, డీపీఆర్ తదితర అంశాలపై చర్చించారు. భారాస ఉద్యమ కార్యాచరణ నిర్ణయించిన అనంతరం.. ప్రభుత్వం ప్రస్తావిస్తున్న అంశాలపై చర్చించినట్లు సమాచారం. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై బలంగా పార్టీ స్వరం వినిపించాలని కేసీఆర్ సూచించినట్లు తెలిసింది.



# వాడీవేడికి వేళాయె

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
## తొలిరోజు సభ ముందుకు బిల్లులు
## నదీ జలాలపై ప్రధాన దృష్టి
## సన్నద్ధమైన అధికార, విపక్షాలు

వాడీవేడి చర్చలకు శాసనసభ, శాసన మండలి సమావేశాలు వేదిక కానున్నాయి. సోమవారం ఉదయం 10.30కు ప్రారంభం కానున్న సమావేశాల్లో తొలిరోజు దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాప తీర్మానాలు సహా కొన్ని బిల్లులకు సంబంధించిన పత్రాలను సభలో ప్రవేశపెట్టనున్నారు. జీహెచ్‌ఎంసీలో ఓఆర్‌ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల విలీనం, జీహెచ్‌ఎంసీ పరిధి పెరిగినందున వార్డుల సంఖ్య 150 నుంచి 300కి పెంపు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు, తెలంగాణ జీఎస్‌టీ సవరణ, ఉద్యోగుల హేతుబద్ధీకరణ, వేతన నిర్మాణ సవరణకు సంబంధించిన రెండు ఆర్డినెన్సులు, పంచాయతీరాజ్ చట్ట సవరణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి గెజిట్ ప్రచురణల ఆర్డినెన్సులకు ఈ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించనున్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష(టీఎస్‌ఎస్) ఆడిట్ రిపోర్ట్, తెలంగాణ పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా ఆడిట్ రిపోర్ట్, ఉద్యాన అభివృద్ధి సంస్థ వార్షిక లెక్కలు, తదితర పత్రాలను అసెంబ్లీలో ప్రవేశపెడతారు. తొలిరోజు సమావేశాలు ముగిసిన అనంతరం..ఉభయ సభలు వచ్చే నెల 2కు వాయిదా పడే అవకాశాలున్నాయి. 30 వైకుంఠ ఏకాదశి, 31న ఆంగ్ల సంవత్సరం చివరి రోజు.. జనవరి 1 తొలిరోజును పురస్కరించుకొని సమావేశాలు నిర్వహించడం లేదని తెలుస్తోంది. సోమవారం ఉభయ సభల వాయిదా అనంతరం.. రెండింటిలోనూ బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలు నిర్వహిస్తారు. ఎన్ని రోజుల పాటు సభలు నిర్వహించాలో నిర్ణయిస్తారు. మూణ్నాలుగు రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.


### కృష్ణా, గోదావరి నదీ జలాలపై చర్చ

ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరి నదీ జలాలపై చర్చించనున్నారు. ప్రధానంగా కృష్ణా నదీ జలాలు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయింపులపై లోతైన చర్చ జరగనుంది. ఈ పథకం డీపీఆర్‌ను కేంద్ర

వివరాలు 2లో..

## హాదీ హంతకులు భారత్‌కు రాలేదు...

### బంగ్లాదేశ్ ప్రచారాన్ని ఖండించిన బీఎస్ఎఫ్



- బంగ్లాదేశ్ విద్యార్థి నేత హత్య కేసులో నిందితులు భారత్‌లో ఉన్నారన్న ఆరోపణలు
- ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన బీఎస్ఎఫ్, మేఘాలయ పోలీసులు
- సరిహద్దు దాటి ఎవరూ దేశంలోకి ప్రవేశించలేదని స్పష్టం చేసిన బీఎస్ఎఫ్
- నిందితులు రాష్ట్రంలోకి రాలేదు, ఎవరినీ అరెస్టు చేయలేదన్న మేఘాలయ పోలీసులు
- భారత్‌పై తప్పుడు ప్రచారం జరుగుతోందన్న భద్రతా బలగాలు

వివరాలు 2లో..

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా దగ్గుబాటి సురేష్ బాబు విజయం




హైదరాబాద్: తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్‌గా ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు ఎన్నికయ్యారు. ప్రొగ్రెసివ్ ప్యానల్ మద్దతుతో ఆయన విజయం సాధించారు. ఏడాది పాటు సురేష్ బాబు ఈ పదవిలో ఉండనున్నారు. ఫిల్మ్ ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ, కార్యదర్శిగా అశోక్ కుమార్, ట్రెజరర్?గా ముత్యాల రామ్ దాస్ ఎన్నికయ్యారు. ఆదివారం (డిసెంబర్ 28) ప్రొగ్రెసివ్ ప్యానల్, మన ప్యానెళ్ల మధ్య ఫిలిం ఛాంబర్ ఎన్నికలు హెూరాహెూరీగా జరిగాయి. మన ప్యానల్ నుంచి చిన్న నిర్మాతలు, ప్రొగ్రెసివ్ ప్యానల్ నుంచి బడా నిర్మాతలు పోటీ పడ్డారు. ప్రొడ్యూసర్స్ సెక్టార్, స్టూడియో సెక్టార్, ఎగ్జిబిటర్స్ సెక్టార్, డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ మొత్తం నాలుగు సెక్టార్లలో 48 మంది కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి.

వివరాలు 2లో..


## భారాస వాదనలను తిప్పికొడదాం

- పూర్తి ఆధారాలతో సిద్ధంకండి
- అసెంబ్లీ నేపథ్యంలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- 'పాలమూరు'లో వారు అనుమతి కోరింది 7.15 టీఎంసీలకు మాత్రమే..
- ట్రైబ్యునల్ తీర్పు వచ్చేలోగా 45 టీఎంసీలను మనం కోరడంలో తప్పేముందని ముఖ్యమంత్రి వ్యాఖ్య



"పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై భారాస ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తోంది. అసెంబ్లీలో వారి వాదనలను తిప్పికొడదాం. పూర్తి ఆధారాలతో సిద్ధంకండి" అని నీటిపారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. కృష్ణా, గోదావరి జలాలపై శాసనసభలో చర్చ జరగనున్న నేపథ్యంలో కృష్ణా ట్రైబ్యునల్, 'పాలమూరు' ఎత్తిపోతలతో సహా కృష్ణా బేసిన్‌పై ఆదివారం అధికారులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. "పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద తాగునీటి కోసం 7.15 టీఎంసీలతో

వివరాలు 2లో..



## ఆపరేషన్ సిందూర్ తో తీవ్రంగా భయపడిన పాక్...

- 'ఆపరేషన్ సింధూర్' వేళ బంకర్‌లోకి వెళ్లమన్నారని అంగీకరించిన పాక్ అధ్యక్షుడు జర్దారీ
- పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన సైనిక చర్య
- ఆపరేషన్ సమయంలో పాక్ అగ్రనాయకత్వంలో తీవ్ర భయాందోళన

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాకిస్థాన్ ఉన్నత నాయకత్వాన్ని ఎంతగా భయపెట్టిందో స్వయంగా ఆ దేశ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మాటల్లోనే వెల్లడైంది. ఆపరేషన్ సమయంలో తనను బంకర్‌లోకి వెళ్లి దాక్కోవాలని సైన్యం సూచించిందని ఆయన అంగీకరించారు. ఈ వ్యాఖ్యలతో భారత దాడుల తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది.
ఇటీవల ఓ బహిరంగ సభలో జర్దారీ మాట్లాడుతూ, "నా మిలటరీ సెక్రటరీ నా వద్దకు వచ్చి, 'ఆపరేషన్ సిందూర్' పేరుతో

వివరాలు 2లో..

# సిగాచీ సీఈవో అరెస్ట్

## పేలుడు జరిగిన ఆరు నెలలకు పోలీసుల చర్య
## 14 రోజుల రిమాండ్.. కంది జైలుకు తరలింపు

- 54 మంది మృతి కేసులో కీలక పరిణామం
- సంగారెడ్డి ఫ్యాక్టరీ ప్రమాదం కేసులో సిగాచి ఎండీ అరెస్ట్
- అమిత్ రాజ్ సిన్హాకు జ్యుడీషియల్ కస్టడీ విధించిన కోర్టు
- దర్యాప్తు జాప్యంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్





సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటనకు సంబంధించి పోలీసులు ఎట్టకేలకు పరిశ్రమ ఎండీ, సీఈవో అమిత్‌రాజ్ సిన్హాను అరెస్టు చేశారు. జూన్ 30న జరిగిన ప్రమాదంలో డయ్యర్ పేలి 46 మంది కార్మికులు మృతి చెందగా మరో ఎనిమిది మంది ఆచూకీ లభించలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద తీవ్రతను పరిశీలించారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు కంపెనీ నుంచి రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని ప్రకటించారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబాలకు చెందిన వారు అప్పట్లో బానూరు ఠాణాలో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు యాజమాన్యంపై బీఎన్ఎస్ సెక్షన్లు 105, 110, 118(1), 118(2) కింద కేసు నమోదు చేశారు. బాధితులకు పరిహారం అందించడంలో

వివరాలు 2లో..

# హాదీ హంతకులు భారత్‌కు రాలేదు...

బంగ్లాదేశ్‌లో సంచలనం సృష్టించిన విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య కేసులో ప్రధాన నిందితులు భారత్‌కు పారిపోయారంటూ వస్తున్న ఆరోపణలను భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), మేఘాలయ పోలీసు విభాగం తీవ్రంగా ఖండించాయి. ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు చేసిన ఈ ప్రకటనలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశాయి.ఈ విషయంపై బీఎస్ఎఫ్ (మేఘాలయ ఫ్రంటియర్) అధికారులు స్పందిస్తూ, అంతర్జాతీయ సరిహద్దు నుంచి నిందితులు భారత్‌లోకి ప్రవేశించినట్లు తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. సరిహద్దుల్లో తమ బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే పొరుగు దేశం ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తోందని వారు మండిపడ్డారు.అదేవిధంగా, బంగ్లాదేశ్ పోలీసులు, అక్కడి మీడియా చేస్తున్న ప్రచారంలో నిజం లేదని మేఘాలయ పోలీసులు కూడా తేల్చిచెప్పారు. ఈ కేసుతో సంబంధం ఉన్న నిందితులు ఫైసల్ కరీం మసూద్, ఆలంగీర్ షేక్‌లు తమ రాష్ట్రంలోకి ప్రవేశించలేదని, ఈ వ్యవహారంలో తాము ఎవరినీ అరెస్టు చేయలేదని వివరించారు. భారత్‌లో గందరగోళం సృష్టించేందుకు బంగ్లాదేశ్ మీడియా ఉద్దేశపూర్వకంగా కల్పిత కథనాలను ప్రచారం చేస్తోందని ఆరోపించారు.కాగా, హాదీ హత్య కేసు నిందితులు భారత్‌కు పారిపోయారని, వారికి సహకరించిన కొందరు భారతీయులను మేఘాలయ పోలీసులు అరెస్టు చేశారని ఢాకా పోలీసులు ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను భారత అధికారులు ముక్తకంఠంతో ఖండించారు.

# సిగాచీ సీఈవో అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

తీవ్ర జాప్యం చేస్తున్నారని స్థానిక న్యాయవాది బాబూరావు న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని న్యాయస్థానాన్ని కోరారు. న్యాయస్థానం సమగ్ర విచారణ చేపట్టాలని, బాధితులకు న్యాయం చేయాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది. ప్రమాదానికి కారకులైన యాజమాన్య ప్రతినిధులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో బానూరు ఠాణాలో నమోదైన కేసుల ఆధారంగా శనివారం సాయంత్రం ఎండీ, సీఈవో అమిత్‌రాజ్ సిన్హాను అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. 14 రోజుల రిమాండు విధించడంతో కందిలోని జిల్లా జైలుకు తరలించారు.

**అరెస్టు సంకేతాలతో పరిహారం పంపిణీ**

ఘటన జరిగిన సమయంలో మృతిచెందిన 46 మంది కార్మికుల కుటుంబాలకు రూ.42 లక్షల చొప్పున పరిహారం అందించారు. ఆచూకీ లభించని ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పంపిణీ చేశారు. ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీతోపాటు హైలెవల్ కమిటీలు కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని నివేదికలు సమర్పించాయి. దీంతోపాటు న్యాయస్థానం సైతం ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించిన నేపథ్యంలో రెండు రోజుల కిందట ప్రమాదంలో ఆచూకీ లభించని ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి మరో రూ.17 లక్షల చొప్పున చెక్కులను కార్మిక శాఖ అధికారులకు అందించారు. ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని గతంలో ప్రకటించిన నేపథ్యంలో మిగిలిన దానిపై స్పష్టత కొరవడింది. అమిత్‌రాజ్ సిన్హా అరెస్టు నేపథ్యంలో సంస్థ ప్రతినిధులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. చట్టప్రక్రియకు పూర్తిగా సహకరిస్తున్నామని పేర్కొన్నారు.

# భారాస వాదనలను తిప్పికొడదాం

- మొదటి పేజి తరువాయి

పనులు చేయడానికి అనుమతించాలని నాడు భారాస కోరింది. ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీలు కావాలన్న అంశంపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పు వచ్చేలోగా తాగు, సాగుకు కలిపి 45 టీఎంసీలు వినియోగించుకొంటామని మనం కేంద్రాన్ని కోరడం తప్పెలా అవుతుంది. ఇందులో ప్రాజెక్టు సామర్థ్యం తగ్గించింది ఎక్కడ?"అని ముఖ్యమంత్రి మాట్లాడినట్లు సమాచారం. సమావేశంలో ఇంజినీర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరాలు తెలిపారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం సమావేశంలో చర్చించిన అంశాలిలా ఉన్నాయి.

**జూరాల నుంచి ఎందుకు మార్చాల్సి వచ్చింది**

జూరాల జలాశయం నుంచి నీటిని మళ్లించేలా ప్రతిపాదించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం జలాశయం నుంచి నీరు తీసుకొనేలా ఎందుకు మార్చాల్సి వచ్చిందని సీఎం ఆరా తీశారు. "జూరాల నుంచి చేపట్టిన పథకం మొదట అంచనా, ఆయకట్టు, మళ్లించే నీరు ఎంత? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంగా మార్చిన తర్వాత అంచనా వ్యయం ఎంత? పని చేపట్టిన తర్వాత ఎంత పెరిగింది? ఇందుకు కారణాలేంటి? ప్రస్తుతం పనులు ఏ మేరకు జరిగాయి? మొత్తం పూర్తికి ఇంకా ఎంత ఖర్చవుతుంది?" అని సీఎం అడిగారు. మొదటి డీపీఆర్ ఏమైందని, ఈ పథకాన్ని మార్చడానికి ముందు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఏమని రిపోర్టు ఇచ్చిందనే వివరాలు అందజేయాలని కోరారు. "రాష్ట్ర భూభాగంలో ఉన్న జూరాల నుంచి రోజుకు మూడు టీఎంసీలు తీసుకునేలా పథకాన్ని నిర్మించుకుంటే అంతర్రాష్ట్ర సమస్యలు ఉండేవి కావు కదా. దీనిపై కమిటీ ఏం చెప్పింది. ఇలాంటి అన్ని అంశాలతో సిద్ధం కావాలి"అని అధికారులు, ఇంజినీర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల అనుమతుల కోసం చేసిన ప్రయత్నం, కేంద్రానికి చేసిన విజ్ఞప్తుల గురించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు.

**90 టీఎంసీలకే పట్టుపడుతున్నాం**

సమావేశంలో సీఎం మాట్లాడుతూ.."2023 ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్టు కింద తాగునీటికి 7.15 టీఎంసీలతో పనులు చేసుకోవడానికి అనుమతించాలని అప్పటి భారాస ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత 90 టీఎంసీల కోసం గట్టి ప్రయత్నం చేశాం. కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశాం. లేఖలు రాశాం. ఈ పథకానికి అన్ని అనుమతులు సాధించడంలో జాప్యానికి కారణాలేంటి" అని ముఖ్యమంత్రి ఇంజినీర్లను ప్రశ్నించారు. ఈ విషయంలో జరిగిన మొత్తం ఉత్తర ప్రత్యుత్తరాలను బయటకు తీయాలని సూచించారు. బచావత్, బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునళ్ల కేటాయింపులు కలిపి 1005 టీఎంసీలతో పాటు పోలవరం ద్వారా మళ్లించే నీటిలో వాటా 45 టీఎంసీలను కలిపి మొత్తం 1050 టీఎంసీలపై ఇప్పటి వరకు ట్రైబ్యునల్‌లో జరిగిన వాదనల వివరాలను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, కార్యదర్శి మాణిక్‌రాజ్, ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు అంజద్ హుస్సేన్, రమేశ్‌కుమార్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల చీఫ్ ఇంజినీర్ విజయభాస్కర్‌రెడ్డి, వివిధ ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్లు, అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ తో తీవ్రంగా భయపడిన పాక్...

- మొదటి పేజి తరువాయి

భారత్ దాడులు చేస్తోంది, యుద్ధం ప్రారంభమైంది, మనం బంకర్‌లోకి వెళదాం' అని సూచించాడు" అని తెలిపారు. అయితే, తాను ఆ సూచనను తిరస్కరించానని, "నాయకులు యుద్ధభూమిలోనే ప్రాణాలు విడుస్తారు కానీ, బంకర్లలో కూర్చుని చనిపోరు" అని ధీమాగా చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణులతో విరుచుకుపడింది. కనీవినీ ఎరుగని రీతిలో భీకరదాడులు చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

భారత్ దాడుల తీవ్రతకు పాక్ అధ్యక్ష భవనం సైతం వణికిపోయిందనడానికి జర్దారీ వ్యాఖ్యలే నిదర్శనం. ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న కఠిన వైఖరి పాకిస్థాన్‌ను ఏ స్థాయిలో కలవరానికి గురిచేసిందో ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

# తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా దగ్గుబాటి సురేష్ బాబు విజయం

- మొదటి పేజి తరువాయి

ప్రొగ్రెసివ్ ప్యానెల్ తరఫున డి.సురేష్ బాబు, మన ప్యానెల్ మద్దతుతో నట్టి కుమార్ ఫిలిం ఛాంబర్ అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. ఓవరాల్‌గా 48 మంది కార్యవర్గానికి ప్రొగ్రెసివ్ ప్యానెల్?లో 31 మంది, మన ప్యానెల్?లో 17 మంది గెలిచారు. తద్వారా ఫిలిం ఛాంబర్ ఎలక్షన్‌లో ప్రొగ్రెసివ్ ప్యానెల్ ఘనవిజయం సాధించింది. ప్రొగ్రెసివ్ ప్యానెల్ మద్దతుతో సురేష్ బాబు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

ఫిలిం ఛాంబర్ ఎన్నికలు వివరాలు:

**ప్రొడ్యూసర్స్ సెక్టార్:**

**ప్రొగ్రెసివ్ ప్యానెల్ నుంచి ఐదుగురు గెలుపొందారు**

మన ప్యానెల్ నుంచి ఏడుగురు గెలుపొందారు

**స్టూడియో సెక్టార్:**

మన ప్యానెల్ నుంచి ముగ్గురు

ప్రొగ్రెసివ్ ప్యానెల్ నుంచి ఒక్కరు..

**ఎగ్జిబిటర్స్ సెక్టార్:**

ప్రొగ్రెసివ్ ప్యానెల్ నుంచి 14 మంది గెలిచారు

మన ప్యానెల్ నుంచి 2 సభ్యులు గెలుపొందారు.

**డిస్ట్రిబ్యూషన్ సెక్టార్:**

మొత్తం12 ఈసీ మెంబర్స్‌కు గానూ..

ప్రొగ్రెసివ్ ప్యానెల్ నుంచి 8 మంది గెలిచారు.

మన ప్యానెల్ నుంచి 3 సభ్యులు గెలిచారు.

ఒకటి టై గా నిలిచింది.

# వాడీవేడికి వేళాయె

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం వెనక్కి పంపించగా.. ఈ వ్యవహారం భారాస హయాంలోనే జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. భారాస మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వెనక్కి వచ్చినట్లు ఆరోపిస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. భారాస అధినేత కేసీఆర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 45 టీఎంసీల కేటాయింపులు మాత్రమే ప్రభుత్వం కోరిందని, ఇది తెలంగాణకు నష్టం చేకూర్చుతుందని భారాస నేతలు ఆరోపిస్తుండగా.. తాము 90 టీఎంసీలు కోరుతూనే.. ముందస్తుగా ట్రైబ్యునల్ పరిధిలోకి రాని 45 టీఎంసీలకు అనుమతులు ఇవ్వాలని మాత్రమే అడిగామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ అంశాలపై సభలో వాడీవేడి చర్చలు జరిగే అవకాశాలున్నాయి.

## భాగ్యనగరంలో తగ్గిన నేరాలు.. పెరిగిన అఘాయిత్యాలు.. పోలీసుల వార్షిక నివేదిక వెల్లడి

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో మొత్తం నేరాల సంఖ్య గణనీయంగా తగ్గినప్పటికీ, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. 2025 సంవత్సరానికి గాను హైదరాబాద్ నగర పోలీసులు విడుదల చేసిన వార్షిక నేర నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 2024తో పోలిస్తే 2025లో మొత్తం క్రైమ్ రేట్ 15 శాతం మేర తగ్గుముఖం పట్టిందని నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తెలిపారు.శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సజ్జనార్ వార్షిక నివేదిక వివరాలను వెల్లడించారు. నివేదిక ప్రకారం, 2024లో 35,944 కేసులు నమోదు కాగా, 2025లో ఆ సంఖ్య 30,690కి తగ్గింది. అయితే, ఇదే సమయంలో మహిళలపై నేరాలు 6 శాతం పెరిగాయి. 2024లో 2,482 కేసులు నమోదు కాగా, 2025లో 2,625 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా భర్త, వారి బంధువుల నుంచి వేధింపులకు సంబంధించిన కేసులు 31 శాతం పెరిగి 813 నుంచి 1,069కి చేరాయి. మరోవైపు అత్యాచార కేసులు 31 శాతం తగ్గి 584 నుంచి 405కు పడిపోవడం గమనార్హం.
అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, చిన్నారులపై లైంగిక దాడుల నిరోధక చట్టం (పోక్సో) కింద నమోదైన కేసులు ఏకంగా 27 శాతం పెరిగాయి. 2024లో 449గా ఉన్న ఈ కేసుల సంఖ్య, 2025 నాటికి 568కి చేరింది.మహిళలపై కేసులు పెరగడంపై కమిషనర్ సజ్జనార్ స్పందిస్తూ, "గతంలోలా కాకుండా ఇప్పుడు మహిళలు ధైర్యంగా పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. వారిలో అవగాహన పెరిగింది. అందుకే కేసుల సంఖ్య పెరిగినట్లు కనిపిస్తోంది. మేము ప్రతి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం," అని వివరించారు.మరోవైపు, పలు కీలక విభాగాల్లో నేరాలు గణనీయంగా తగ్గాయి. ఆస్తి సంబంధిత నేరాలు 28 శాతం, శరీర సంబంధ నేరాలు 16 శాతం, హత్యలు 10 శాతం, సైబర్ క్రైమ్ కేసులు 8 శాతం తగ్గాయి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా 27 శాతం తగ్గుముఖం పట్టాయి."ప్రోయాక్టివ్ పోలీసింగ్, మెరుగైన దర్యాప్తు పద్ధతులు, డేటా విశ్లేషణ వంటి చర్యల వల్లే మొత్తం నేరాలను 15 శాతం తగ్గించగలిగాం. నగరంలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయి," అని సజ్జనార్ తెలిపారు. 2026లో నేరాల నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు వంటి టెక్నాలజీని మరింతగా వినియోగిస్తామని, షీ టీమ్‌లను బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఏడాది పరిష్కారమైన కేసుల్లో శిక్షల రేటు 63 శాతంగా ఉందని నివేదికలో పేర్కొన్నారు.

## తిరుమల వైకుంఠ ద్వార దర్శనం... పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

### వైకుంఠ ద్వార దర్శనం పురస్కరించుకుని పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామన్న ఎస్పీ సుబ్బారాయుడు

### డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతాయని వెల్లడి

### ప్రతిరోజూ 60 వేల టోకెన్ల చొప్పున దర్శనాల కేటాయింపు జరిగిందన్న ఎస్పీ



వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని తిరుమలలో భక్తుల భద్రత కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు.

డిసెంబర్ 30, 2025న వైకుంఠ ఏకాదశి, జనవరి 8, 2026న వైకుంఠ ద్వాదశి పర్వదినాల నేపథ్యంలో మొత్తం 10 రోజుల పాటు (డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు) వైకుంఠ ద్వార దర్శనం కొనసాగుతుందని ఎస్పీ వెల్లడించారు. ఈ కాలంలో తిరుమల అంతటా పటిష్టమైన పోలీసు బందోబస్తు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

సుమారు 2 వేల మంది పోలీసు సిబ్బందితో తిరుమలలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1 తేదీల్లో టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో సుమారు 25 లక్షల మంది భక్తులు దర్శన టోకెన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రతిరోజూ 60 వేల టోకెన్ల చొప్పున దర్శనాల కేటాయింపు జరిగిందన్నారు. భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ నిఘా వంటి ఏర్పాట్లను ముందుగానే అమలు చేస్తున్నట్లు చెప్పారు. టీటీడీ అధికారులతో సమన్వయం చేసుకుని విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు పలు సూచనలు చేస్తూ, దర్శన సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ, శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీసు సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. పిల్లలు, వృద్ధులు, విలువైన ఆభరణాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బ్యాడ్మింటన్ పసిడి విజేత సూర్య చరిష్మకు సీఎం చంద్రబాబు అభినందనలు




సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్ షట్లర్ సూర్య చరిష్మపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సూర్య చరిష్మ సాధించిన విజయం అసాధారణమైన ఘనత అని, ఇది రాష్ట్ర క్రీడాకారిణుల ప్రతిభకు గొప్ప నిదర్శనమని ఆయన కొనియాడారు.విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో ఈ ఘనత నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన సూర్య చరిష్మ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.ఇదే టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు కూడా చరిత్ర సృష్టించింది. తొలిసారిగా టీమ్ విభాగంలో రజత పతకం సాధించి సత్తా చాటింది. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో విజయాలతో వెలిగిపోతూ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తెస్తున్నారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్య చరిష్మ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షించారు. ఈ విజయాలు రాష్ట్ర క్రీడారంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని, యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# కల్వర్టు గుంతలో పడి ముగ్గురి మృతి




డిసెంబర్ (28) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
నారాయణఖేడ్ పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిజాంపేట్, బీదర్ 161బి నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి కల్వర్టు గుంతలో పడి నారాయణఖేడ్ మండల్ నర్సాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు నారాయణఖేడ్ నుండి బైకుపై వారి సొంత గ్రామమైన నర్సాపూర్ వెళ్తుండగా అదుపు తప్పి రోడ్డుపై నిర్మిస్తున్న కల్వర్టు గుంతలో పడి అక్కడికక్కడే మృతి ఆవుటి నర్సింలు,27 జిన్న మల్లేష్, 24 జిన్న మహేష్ 23 గా గుర్తింపు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న, మీడియా మిత్రులు



డిసెంబర్ (సి కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ పొలంపల్లి గ్రామానికి చెందిన, సీయోను ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు, పాస్టర్ రాజశేఖర్ కూతురు అద్వితీయ పుట్టినరోజు వేడుకలు స్థానిక చర్చిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమనికి చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై అద్వితీయను ఆశీర్వదించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు, అద్వితీయ నిండు నూరేళు ,,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభువైన ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని వారు అన్నారు,ఈ కార్యక్రమానికి చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ ,చేగుంట పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, దొంతి రెడ్డి బల్ రెడ్డి, జాను, ఎం శ్రీనివాస్, మీడియా మిత్రులు ప్రకాష్, అన్నం మహేష్, కొండి శ్రీనివాస్, నాగార్జున, పొలంపల్లి సీయోను సంఘ సభ్యులు పీటర్,లాజర్,ఇసాక్,ఆకుల,నరేష్,వి పీటర్,అజయ్, గోపి,అఖిల్, అభి,తేజ,విష్ణు,బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టిన నూతన సర్పంచ్ మంగులాల్ నాయక్

- వీధిలైట్ల మరమ్మత్తులు
- డోజర్ తో వీధులు శుభ్రం చేయించడం.




సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్తు హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలంలోని గాంధీనగర్ గ్రామపంచాయతీగా బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచ్ మంగులాల్ నాయక్ గ్రామంలో ఉన్న సమస్యలను చక్కదిద్దేందుకు నడుం బిగించారు. ముందుగా గ్రామంలో విద్యుత్ దీపాలను పునరుద్ధరించారు. గ్రామ వీధులకు ఇరువైపు ల పిచ్చి మొక్కలు చెత్తతో ఉండడంతో డోజర్ సహాయంతో శుభ్రం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అందుకు గ్రామస్తుల సహకారం కూడా బాగుందని గ్రామస్తుల సహకారంతోనే మూడుకు గ్రామాలఅభివృద్ధిని చేసుకుంటామని అన్నారు. గ్రామంలో ఉన్న మేజర్ సమస్యలపై దృష్టి సారిస్తానని మండల నాయకులు శాసనసభ్యులు సహకారంతో గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్ర రవీందర్ ధారావత్ లాలు మాలోత్ బద్రు, కొర్రా సామ్య, పూనెం సూరయ్య గుగులోత్ బాలాజీ,కార్యదర్శిలు ఉన్నారు

# ఉపాధి హామీ పథకానికి పేరు మాత్రమే మార్చినారు





- వికాషత్ భారత్ జి రామ్ అనే పేరు
- ఉపాధి హామీ 100 రోజులకు బదులుగా 125 రోజులు
- బిజెపికిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కి బాత్ లైవ్ కార్యక్రమాన్ని రైతులకు చూడడం జరిగినది. అనంతరం సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు 15వ కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం మార్చి 31 తర్వాత మూడు వేల కోట్ల రూపాయలు గ్రామపంచాయతీ అకౌంట్లో డైరెక్టుగా పడుతున్నవి. ఒక మనిషికి 815 రూపాయలు చొప్పున వెయ్యి జనాభా గల గ్రామపంచాయతీకి ఎనిమిది లక్షల 15 వేల రూపాయలు చొప్పున మూడు సంవత్సరాలకు నిధులు సుమారు 24 లక్షల రూపాయలు ఒకేసారి పడుతున్నవి. పెద్ద గ్రామ పంచాయతీలకు సుమారు కోటి రూపాయల దాకా పడే అవకాశం ఉన్నది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక్క రూపాయి కూడా లేవు, కావున కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులు ఇస్తున్నది, సర్పంచులు నేరుగా మీ అకౌంట్లో పడతాయి కాబట్టి మీ గ్రామ పంచాయతీ అవసరాలకు నేరుగా వాడుకునే అవకాశం ఉన్నది. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసినారని ప్రచారం చేస్తున్నారు ఉపాధి హామీ పథకాన్ని పేరు మాత్రమే మార్చినారు. వికసత్ భారత్ జి రామ్ జి అనే పేరు పెట్టినారు. ఉపాధి హామీ 100 రోజులకు బదులుగా 125 రోజులు పెంచినారు, వ్యవసాయ పని సీజన్లో 60 రోజులు విరామం ఇచ్చినారు, ఉపాధి హామీ నిధులను గ్రామపంచాయతీలు తమ అవసరాలకు అనుగుణంగా డెవలప్మెంట్ కు ఉపయోగించుకునే అవకాశం ఉన్నది. ఉపాధి హామీ కూలీలకు 15 రోజుల్లోపే తమ అకౌంట్లో ఉపాధి కూలీ డబ్బులు పడతాయి. మహాత్మా గాంధీ తన ఉద్యమాల్లో కూడా రామ్ రామ్ అని చెప్పి ప్రతినిత్యం అనేవారు ఆ మహాత్మా గాంధీ ఆశయాలకు అనుకొనగానే వికసత్ భారత్ జి రామ్ జి అని ఉపాధి హామీ పేరు పెట్టినారు. ఉపాధి హామీ నిధులు ప్రజలు అవసరాలకు అనుగుణంగా రైతు కూలీలకు అనుకూలంగా చట్టాన్ని తయారు చేసినారు. కానీ కాంగ్రెస్ వామపక్ష పార్టీలు ఉపాధి హామీని ఎత్తివేసినారని దుష్ప్రచారం చేస్తున్నవి. వారి మాటలని ప్రజలు విశ్వాసించట్లేదు రాబోయే కాలంలో తెలంగాణలో కూడా బిజెపి అధికారం రావడం ఖాయమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నున్న రమేష్, తెల్లం నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, సిరిపురపు గోపాలరావు, పురేటి శ్రీను, నారా వెంకట్ నర్వ లేని కృష్ణ, వెంకటేశ్వర్లు, వందన సుబ్బు తదితరులు పాల్గొన్నారు

# అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



డిసెంబర్ 28 (సీ కే న్యూస్) చేగుంట
దేశ స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర మర్చిపోలేనిది.
దేశంలోని పేదల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంస్కరణలు చేపట్టింది.
గ్రామపంచాయతీయులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రోజ్ గార్ నిధులు, 13 వ మరియు 14వ ఫైనాన్స్ ద్వారా నిధులు ఇచ్చింది.
ఈ విషయం ఎంపీ రఘునందన్ రావుకి తెలవకపోవడం దారుణం.
దుబ్బాక నియోజకవర్గంకు ఎంపీగా రఘునంద రావు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేసిన.
దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.
జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య రాజకీయాలకు పునాది వేసిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని 1885 డిసెంబర్ 28న ముంబైలో స్థాపించిన అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ గారు. దీనికి మొదటి అధ్యక్షుడుగా వోమేశ్ చంద్ర బెనర్జీ వ్యవహరించడం జరిగింది తెలిపారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో (1885%-%1947) కాలంలో భారత స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ పార్టీ వెన్నెముకగా నిలిచి ప్రధాన నాయకులు మహాత్మా గాంధీ అహింస,సత్యాగ్రహం సిద్ధాంతంతో పాటు, జవహర్‌లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ మరి ఎందరో మహా నాయకుల సారథ్యంలో 1947 ఆగస్టు 15న భారత్‌కు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. స్వాతంత్ర అనంతరం పాలన (1947%-%1964)భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో రాజ్యాంగ అమలు, ప్రజాస్వామ్య బలోపేతం, భారీ నీటి పారుదల ప్రాజెక్టులు కృషి చేశారని తెలిపారు.ఇందిరా గాంధీ(1966–1984)హయాంలో బ్యాంకుల జాతీయీకరణ, గరీబీ హటావో నినాదం,1971 యుద్ధ విజయం సాధించడం జరిగిందని తెలిపారు.రాజీవ్ గాంధీ (1984%-%1989) హయాంలో ఐటీ, టెలికాం విప్లవానికి నాంది,యువ నాయకత్వానికి ప్రోత్సాహం ఇవ్వడం జరిగిందని తెలిపారు. తర్వాత ఏర్పడిన యుపిఎ ప్రభుత్వాలు (2004%-%2014) మన్మోహన్ సింగ్ ప్రధాని హయాంలో ఆర్థిక వృద్ధి, %=×% చట్టం, %వీ+చీ=జు+ూ% ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి దేశ ప్రజల అభ్యున్నతికి ఎంతగానో కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని ఈ సందర్భంగా తెలియజేసిన పాతూరి వెంకటస్వామి గౌడ్, కమలాకర్. 2014 నుండి ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పైన ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం,రాజ్యాంగ రక్షణ, ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి పైన నిరంతరం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిదిలిస్తుందని అది ఈ రోజే జరుగుతున్న ప్రక్రియ అని చెప్పడం దారుణమని తెలిపారు. గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు రోజ్ గార్ నిధులని, 13వ మరియు 14 ఫైనాన్స్ నిధులు కూడా నేరుగా గ్రామ పంచాయతీలకు ఇచ్చిందని ఈ విషయం రఘునందన్ రావుకి తెలవకపోవడం దాన్ని కొత్తగా సర్పంచ్లకు చెప్పడం రఘునందన్ రావు చతురత అనుకుంటున్నారని కానీ దీని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. ముందుగా రఘునందన్ రావు మెదక్ ఎంపీగా దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కోనపురం బాల్ యాదవ్, సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కడవెరుగు రమేష్, చాట్లపల్లి బాలా గౌడ్, మల్లక్ మల్లేశం, మండల నరసింహులు, రేకులకుంట మల్లన్న డైరెక్టర్ షేర్వాపురం బాలరాజ్, కూడ వెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు, ఏనగంటి చంద్రం, మాజీ సర్పంచు పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరంధ రవీందర్ రెడ్డి, బాల్తె వెంకటేశం, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, బండారి ఆశ గౌడ్, పాతూరి ప్రదీప్ రెడ్డి, పల్లె సుధాకర్ (లెజెండ్), రెడ్డి బాల్ నర్సు, జంగి బిక్షపతి, బి ఎల్లం, తిప్పనబోయిన స్వామి, మమ్మద్ సాజిద్, నిఖిల్, చౌదర్పల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాళ్యా తండాలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ కార్యక్రమంలిపాల్గొన్న లేళ్ల గోపాల రెడ్డి



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం గ్రామపంచాయతీ కాళ్యా తండాలోమాలోత్ నాగరాజు ఇందిరమ్మ ఇంటి కాంక్రీట్ స్లాబ్ వేసే కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లేళ్ల గోపాల్ రెడ్డి నాయకులు సంగం చిన్న రాజు బాదావత్ హరీష్ గోసు రామారావు మాలోత్ కిషన్ గారు మరియు నాగ నరసింహారావు పాల్గొని పనులను పర్యవేక్షించారు.
పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యమని నాయకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## పింఛన్లు పెంచేది దేవుడెరుగు

- కొత్త పింఛన్లకు రెండు సంవత్సరాలు దాటిన ఎప్పుడు ఇస్తారో
- గిరిజన విద్యార్థి సంఘ జిల్లా అధ్యక్షులు బానోత్ రాంబాబు



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ రాంబాబు నాయక్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ పింఛన్లు పెంచేది దేవుడెరుగు కొత్త పింఛన్లకు దారి ఎప్పుడు అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు వితంతువులకు 2000 రూపాయలు ఉన్న పింఛన్ ని 3000 చేస్తాం వికలాంగులకు 6000 పింఛన్ అందిస్తామంటూ ప్రకటనలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు పింఛన్లు పెంచింది లేదు అదే విధంగా కొత్త పింఛన్లకు సైట్ ఓపెన్ చేసి అర్హులై ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించిన దాఖలాలు లేవు అంటూ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఇప్పటికైనా తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లకు అర్హులై ఉండి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలా లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థి సంఘం ఉద్యమాలకు పిలుపునిస్తుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అనంతారం గ్రామంలో యువకులకు కబడ్డీ డ్రెస్సు అందించిన

- గ్రామపంచాయతీ సర్పంచ్సర్పంచ్ కోర్స రమేష్



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్తు హాథిరామ్ నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోని అనంతారం గ్రామంలోని యువకులు గ్రామ సర్పంచ్ కొరసా రమేష్ దగ్గరికి వచ్చి మేము కబడ్డీ ఆడుతున్నాం మాకు డ్రస్సుల్లేవు ఇప్పించమని కోరగా వెంటనే స్పందించిన సర్పంచ్ రమేష్ డ్రస్సులు తెప్పించి ఈరోజు యువతకు అందించడం జరిగింది యువకులు క్రీడల్లో రాణించాలని మీ భవిష్యత్తును మీరే తీర్చిదిద్దుకోవాలని చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా మంచి మార్గంలో నడవాలని యువతకు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల.వెంకటేశ్వర్లు మలకం వీరభద్రం మలకం నాగరాజు కల్తీ హనుమంతు కోడం.మహేష్ వజ్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు నుండి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

### ఎస్. విజయ చంద్ర , సహాయ వ్యవసాయ సంచాలకులు. మధిర

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి..ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేయుటకు వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులోకి తీసుకువచ్చింది .గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ యాప్ ను అమలులోకి తీసుకురావడం జరిగింది .రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుంది .ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు .ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది .ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌ లు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది .ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది .కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్పు వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రింద తెలిపిన లింకు ద్వారా యాప్పు ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు



## కాళ్యా తండాలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ కార్యక్రమంలిపాల్గొన్న లేళ్ల గోపాల రెడ్డి



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం గ్రామపంచాయతీ కాళ్యా తండాలోమాలోత్ నాగరాజు ఇందిరమ్మ ఇంటి కాంక్రీట్ స్లాబ్ వేసే కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లేళ్ల గోపాల్ రెడ్డి నాయకులు సంగం చిన్న రాజు బాదావత్ హరీష్ గోసు రామారావు మాలోత్ కిషన్ గారు మరియు నాగ నరసింహారావు పాల్గొని పనులను పర్యవేక్షించారు.

పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యమని నాయకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## నేటితో పూర్తికానున్న తిమ్మినేనిపాలెం నుండి పోలంపల్లి బిటి రోడ్డు నిర్మాణ పనులు.

- మరో 3 రోజుల్లో మొదలుకానున్న పందిళ్ళపల్లి - మత్కేపల్లి బీటీ రోడ్డు నిర్మాణ పనులు.




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తిమ్మినేనిపాలెం నుండి పోలంపల్లి వరకు (వయా చిన్నమండవ) సుమారు 7 కిలోమీటర్ల పొడవుతో, 18 అడుగుల వెడల్పుతో, 9 కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్డు పనులు నేటితో పూర్తి దశకు చేరుకుంటున్నాయి. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క కి తిమ్మినేనిపాలెం, చిన్నమండవ, పోలంపల్లి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

అదేవిధంగా మత్కేపల్లి నుండి పందిళ్ళపల్లి వరకు బీటీ రోడ్డు పనులు మరో రెండు మూడు రోజుల్లో ప్రారంభం కానుండగా, ఈ రహదారి నిర్మాణానికి 8 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు కేటాయించిన భట్టి విక్రమార్క కృషి అభినందనీయం.

వచ్చే సంక్రాంతి పండుగ నాటికి ఈ రెండు రోడ్లు పూర్తయితే పందిళ్ళపల్లి గ్రామం నుండి నేరుగా పోలంపల్లి వరకు ప్రజలకు మరో రహదారి అందుబాటులోకి వచ్చినట్లే.

ఈ రెండు రోడ్లపై రైతులు, గ్రామ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించగలరన్న నమ్మకంతో గ్రామ ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## యువతను చైతన్య పరుస్తున్న సర్పంచ్ కొర్సా రమేష్.



సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని అనంతరం గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కొరస రమేష్ గ్రామ యువతను చైతన్యవంతం చేస్తున్నారు. అందులో భాగంగా యువత మత్తు పదార్థాలకు, బెట్టింగ్ లకు అలవాటపడద్దని జీవితాన్ని ఇబ్బందులు పాలు చేసుకోవద్దని యువత సత్ప్రవర్తన కలిగి ఉండాలంటే ఏదో ఒక పనిపై ధ్యాస పెట్టాలని ఆర్థికంగా ఎట్లా బలపడాలో ఆలోచించాలని అందుకు శరీరాన్ని కూడా ఆరోగ్యవంతంగా చేసుకోవడానికి శారీరక వ్యాయామం తో పాటు ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలు తీసుకోవాలని అందులో భాగంగానే యువతను క్రీడల వైపు మలిచేందుకు కబడ్డీ ,వాలీబాల్ లాంటి గేమ్ వైపు దృష్టి మరలిస్తున్నారు అందుకు గ్రామ కబడ్డీ టీం సభ్యులకు (యువతకు) టీ షర్టులను ఆదివారం అందించారు . ఇప్పటికే గ్రామంలో బీదవారిని ఆర్థిక సాయంతో ఆదుకుంటున్న సర్పంచ్ రమేష్ యువతకు ఏం సాయం కావాలన్నా తనవంతు కృషి చేస్తానని యువత బలంగా ఉంటేనే గ్రామం బలంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులుఉసికల వెంకటేశ్వర్లు. మల్కం భద్రం. తదితరులు పాల్గొన్నారు.

## నూతన అక్రిడేషన్ల జారిలో జీవో నెంబర్ 252 సవరించాలి

### తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ డిమాండ్

సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్ :వర్కింగ్ జర్నలిస్టుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 252 సవరించాలని,తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ అన్నారు.

ఆలేరు పట్టణ కేంద్రంలో యూనియన్ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఇటీవల ప్రభుత్వం నూతన అక్రిడెషన్లో కోసం జారీ చేసిన జి ఓ నెం. 252 ను తక్షణమే సవరించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఇండ్ల స్థలాలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు



చెల్లకపోవడం, జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, జర్నలిస్టులకు గౌరవేతనం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, మండల అధ్యక్షులు కుళ్ళ సిద్దులు,జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివ కుమార్, శనిగరం శ్రీనివాస్, సభ్యుల జహంగీర్ పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన






నారాయణఖేడ్:డిసెంబర్ (28) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.

నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామ మందిరంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ శిబిరంలో మొత్తం 51 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు అయ్యప్ప గురుస్వామి కోస్గికర్ శివానంద్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవే లక్ష్యంగా అయ్యప్ప సేవ సమితి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుందని తెలిపారు. రక్తదాన శిభిరంకు సహాయ సహకారాలు అందించిన నాగిరెడ్డి, సుశీల మాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక సేవకర్త, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓం ప్రకాష్, అలాగే పాండు గురు స్వామి, మధుసూదన్ రెడ్డి గురు స్వామి,సంజయ్ ప్రసాద్ గురు స్వామి, సుబ్బారెడ్డి గురుస్వామి, భూమయ్య గురుస్వామి,దత్తు గురుస్వామి, సంగప్ప గురుస్వామి, వంశీ గురుస్వామి, నాగిరెడ్డి,మదన్ లాల్ తదితర గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

## అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

- కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు మండల నాయకులు రామ్ శెట్టి నాగేశ్వరరావు సీనియర్ నాయకులు దుద్దుకూరు సుమంత్ అన్నారు పాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య ప్రసాద్ గాంధీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ మంగులాల్ నాయక్ సాయిరాం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు సుమలత వినోబాబ్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గంగా వత్తు నవీన్ నాయక్ సేవాదళ్ జూలూరుపాడు మండల అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్ పలు గ్రామపంచాయతీలో సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘం మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరుల పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు





సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగిలాల్ నాయక్

, ఓబీసి సెల్ మండల అధ్యక్షుడు ఆర్కె నాయుడు, మండల నాయకులు నరసింహారావు, కృష్ణా ,చేతుల మీదుగా

జూలూరుపాడు మండల కేంద్రం లో బేతలపాడు గ్రామపంచాయతీకి చెందిన నూనావత్ విజయ కు మరియు గుగులోత్ పార్వతి కి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఈరోజు వైరా ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో అందించడం జరిగినది

## గుండె పాడి గ్రామంలో నాయకులు సుమంత్ సర్పంచ్ అరుణ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్తు హోథిరాం నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం, గుండెపుడి గ్రామం లో కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్ స్థానిక సర్పంచ్ భూక్యా అరుణ తో కలిసి కల్యాణలక్ష్మి లబ్ధిదారులు భూక్యా సరోజ, దారావత్ సునీత లకు కల్యాణలక్ష్మి చెక్కులు సుమంత్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య, గోగుల వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ఢీకొని వ్యక్తి వృద్ధుడు మృతి



డిసెంబర్ 28 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ వడియారం గ్రామానికి చెందిన గుండ్ల సిద్ధిరాములు (59) తన వ్యవసాయం పొలం నుండి సాయంత్రం నడుచుకుంటూ తిరిగి ఇంటికి వెళ తుండగా మార్గ మధ్యలో వడియారం గ్రామ శివారులోని మైనంపల్లి ఫంక్షన్ హాల్ ముందర వెనుక నుండి వేగంగా వస్తున్న బైక్ డి కొనడంతో సిద్ధిరాములు తలకు బలమైన రక్త గాయాలు కాగా, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు, ఇట్టి విషయములో మృతుని కుమారుడు గుండ్ల మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పార్టీ పతాక ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు లక్ష్మా రెడ్డి
- అనంతరం మహాత్ముని విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఆ పార్టీ నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అలజిజ్:**ఆత్మకూరు ఎం: కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ చేసిన ఆ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత దేశ స్వాతంత్ర్య సాధనలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అని, భారత దేశ అభివృద్ధి సంక్షేమ పాలనలో తమ పార్టీకే దక్కుతుందని అన్నారు. కానీ పేద వారికి పని కల్పించే ఉద్దేశ్యంతో 2005 సంవత్సరం లో ఆనాటి ప్రధాన మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో మహాత్మాగాంధీ గారి పేరు ను తొలిగించె కుట్ర చేసి ఆ పథకానికి తూట్లు పొడిచే ప్రయత్నం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని అందుకు తమ పార్టీ గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు అనంతరం స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు

## రతన్ టాటా సేవలు అజరామరం..:

కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**కొత్తగూడెం :ప్రముఖ పారిశ్రామికవేత్త, భారతరత్న రతన్ టాటా దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. ఆదివారం కొత్తగూడెంలోని టాటా ఏఐఏ బ్రాంచ్ లో రతన్ టాటా 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రతన్ టాటా వంటి మహోన్నత వ్యక్తి భారతదేశంలో జన్మించడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, తన సంపాదనలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించి కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. లాభాల కంటే విలువలకే ప్రాధాన్యతనిచ్చిన గొప్ప మానవతా వాది రతన్ టాటా అని అన్నారు. భారత పారిశ్రామిక రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన కృషి అనన్యం అని పేర్కొన్నారు. యువత ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి తోడ్పడాలనీ పిలుపునిచ్చారు. అనంతరం లీడర్లు, అడ్వైసర్లు 50 మందికి పైగా రక్త దానం చేశారు. రక్త దాతలను డీఎస్పీ అభినందిస్తూ వారికి సర్టిఫికేట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్, కొచ్చర్ల కమల రాణి బామ్ రాహుల్ వెంకటేష్, లీడర్లు, అడ్వైసర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి

- సర్పంచ్ సండ్రుగుస్రవంతి సతీష్



**డిసెంబర్ 28 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట పట్టణ కేంద్రం లోని ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని చేగుంట సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రం లోని 14వ వార్డు సీఎంఆర్ కాలనీ ప్రజలు గత 15 సంవత్సరాలు నుండి రాకపోకలు అంతరాయం కలుగుతుండడంతో వార్డు ప్రజలు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి తమ సొంత ఖర్చులతో జెసిబి,మట్టి తో రోడ్డు మరమ్మతులు వెంటనే చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈ వో,ఉపసర్పంచ్ రఫిక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సండ్రుగు శ్రీకాంత్, వార్డ్ నెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా మంత్రివర్యుల చేతుల మీదిగా సుంకిశాల టు కాటేపల్లి రోడ్డు ప్రారంభోత్సవం.

**మండల పరిధిలో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులకు ఉప సర్పంచ్ వార్డు నెంబర్లకు ఘన సన్మానం.**

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 28.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో. ముఖ్యఅతిథిగా జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై సుంకిశాల టు కాటపెల్లి రోడ్డు పూర్తి అయిన సందర్భంగా 49 కోట్ల వ్యయంతో పూర్తిచ్చేసి ప్రారంభించారు.

జిల్లా మంత్రిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గజమాలతో సాధారణంగా ఆహ్వానించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారధ్యంలో మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ సర్పంచిగా వార్డు మెంబర్లుగా ఉప సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందిన వారిని సాధారణంగా స్టేజి పైకి పిలిచి మంత్రిగారు స్వయంగా శాలువాతో సన్మానం చేసినారు.

ముందుగా మంత్రి గారు సుంకిశాల వెంకటేశ్వర టెంపుల్ కి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

మీడియాతో మంత్రివర్యులు మాట్లాడుతూ.

పార్టీకి అతీతంగా మండల పరిధిలోని గ్రామ సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ఎవరైనా గ్రామ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యేని కలవవచ్చునని ఈ విషయం గమనించాలని గెలుపొందిన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో యూఎస్ఏ పైళ్ల మల్లారెడ్డి కుంభం విద్యాసాగర్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ ఎమ్మార్వో ఎండిఓ రోడ్డు కాంట్రాక్టర్ సిబ్బంది పోలీస్ సిబ్బంది వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి మండల పరిధిలో కాంగ్రెస్ సర్పంచ్ లు మంత్రి సమక్షంలో సన్మానం చేసుకున్న వారు కంచనపల్లి సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, గోపరాజు పల్లి సర్పంచ్ సలిగంజి పృధ్వి, వెల్వర్తి సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ , రెడ్ల రేపాక సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి, ఆరూరు సర్పంచ్ సుక్క ముత్యాలు, వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, పహిల్వాన్ పురం సర్పంచ్ నర్సాయిగూడెం సర్పంచ్ పసాల జ్యోతి, విజయనంద్, మరియుమండల నాయకులు పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య చెరుకు శివయ్య గౌడ్ తుమ్మల శ్రీనివాస్ బత్తిని సహదేవ్ జక్కజంగారెడ్డి బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.







## నేరడలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలో నేరడ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు,సర్పంచ్ దూసరి నేతాజీ తో కలిసి గ్రామంలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశం స్వాతంత్రం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే స్థితికి ఎదిగామని అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు.పేదరిక నిర్మూలన ధ్యేయంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందిస్తే నేడు బిజెపి ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని అన్నారు. దేశ సంపదను, వనరులను బడా పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేయడమే కేంద్ర ప్రభుత్వ అతి పెద్ద లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నున్నా వీరయ్య, చెవుల తిరుపతిరావు, లక్ష్మీపతి, సుబానీ, మేడ భాస్కర్, ఆలీస్యం శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## సమాచార హక్కు కార్యకర్తల సంఘం ( =ుX - రిజి. నెం: 65/2018) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగాశ్రీ మద్దిశెట్టి సామేలు

**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాచార హక్కు కార్యకర్తల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మతి చిట్టి సామేలుని నియమించినట్లు సంఘం జాతీయ కార్యాలయం, లక్నో అధికారికంగా ప్రకటించింది.

సంఘం జాతీయ అధ్యక్షుల ఆశీస్సులతో ఈ నియామకం జరిగిందని,

తెలంగాణలో సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంచడంలో

ఆయన సేవలు మరింత ఫలప్రదంగా ఉంటాయని ఆశిస్తున్నాము.

=ు× యాక్టివిస్ట్ అసోసియేషన్ జాతీయ కమిటీ.

లక్నో, ఉత్తరప్రదేశ్



# ఫ్లెక్సీలతో రాజకీయ సంకేతం..

- వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ రీ ఎంట్రీ
- వైరా నియోజకవర్గ ప్రజల గుసగుసలు

**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :**వైరా నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మరోసారి చర్చనీయాంశంగా మారారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ పేరు లేకుండా వెలిసిన ఫ్లెక్సీలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రాములు నాయక్ అనంతరం టీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేగా పనిచేశారు. అయితే తదుపరి ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి టికెట్ దక్కకపోవడంతో పార్టీకి రాజీనామా చేశారు. అప్పటి నుంచి రాజకీయంగా స్వతంత్రంగానే కొనసాగుతున్నారు.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన వేళ, ఏన్కూర్, వైరా, కొనిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు మండలాల్లో, వైరా నియోజకవర్గ స్థాయిలో పార్టీ గుర్తు లేకుండా రాములు నాయక్ ఫ్లెక్సీలు దర్శనమివ్వడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.

రాములు నాయక్ తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారా? లేక కొత్త రాజకీయ వేదికను ఎంచుకుంటారా? లేదా మరోసారి స్వతంత్రంగా ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారా? అన్న అంశాలపై ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో ఆయన అభిమానుల్లో బీఆర్ఎస్‌లో చేరితేనే అనుకూలమన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

రాములు నాయక్ తాజా కదలికలు రాజకీయ వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయన తదుపరి నిర్ణయం త్వరలో వెలువడే అవకాశాలున్నాయని నియోజకవర్గ వ్యాప్తంగా చర్చ సాగుతోంది.




## నూతన వస్త్ర అలంకరణ వేడుకున్న పాల్గొన్న ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**రామకృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు.,.. అరుణ మనవరాలు.. యాన, మనవడు. వివి యాన్ లకు నూతన వస్త్ర అలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్....


లక్ష్మీ గార్డెన్ బోనకల్ రోడ్డు ఖమ్మం నందు రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు... అరుణ పెద్ద కుమారుడు.. అనిల్ కుమార్.., ప్రమిద, కూతురు కుమారుడు, యాన... వివి యాన్. లకు నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను, అక్షింతలు వేసి దీవించిన..... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడపల్లి భాస్కర్ గౌడ్.... వాసవి గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ హైదరాబాద్. మోహన్ రావు, రామకృష్ణాపురం సర్పంచ్. రామారావు... గాంధీ నగర్ సర్పంచ్ ఓ వీరభద్రం, ఉప సర్పంచ్ వంగూరి రమేష్, నూతన వస్త్రాలంకరణలో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మంద రాజకుమార్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఎం డ టబిఆర్ఎస్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**నాగులవంచ గ్రామ పంచాయతీ ఎంప్లాయ్ మంద రాజకుమార్ మృత దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి, రాజకుమార్ కుటుంబానికి సానుభూతి తెలియచేసిన నాగులవంచ సిపిఎం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, తోటకూరి వెంకటనరసయ్య, సామినేని అప్పారావు,వంకాయల పాటి లచ్చయ్య,సామినేని బాబురావు, అంబటి వెంకటి, అనగాని కళ్యాణ్,రౌతు అప్పారావు, గంధం నాగార్జున,%ఎ%.బాబు. తదితరులు పాల్గొన్నారు

## చిన్నమండవ సర్పంచ్ రామచంద్ర రావు కలిసిన సీనియర్ మండల నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండలం చిన్నమండవ గ్రామానికి నూతన సర్పంచిగా ఎన్నికైన పర్చ రామచంద్రరావు పాతర్లపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొండ్రు జానకిరామయ్య (సీపీఎం ) ,యాదగిరి, రమేష్ సిపిఐ పార్టీ నాయకులు సర్పంచ్ గా ఎన్నికైనందుకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించటం జరిగింది...

## ఎస్సీ కాలనీలో చర్చికి క్రిస్టమస్ సందర్భంగా సౌండ్ సిస్టం అందజేసిన సర్పంచ్ బాదావత్ సరోజ రవి నాయక్ డ వార్డు సభ్యులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మహబూబాద్ జిల్లా గర్ల మండలము రాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ లో ఉన్న చర్చిలో క్రిస్మస్ సందర్భంగా వారి కోరిక మేరకు చర్చికి సౌండ్ సిస్టం వస్తువులను మునగాల రాములు, సైదమ్మ భాషపొంగు రాములు కు అందజేసిన

సర్పంచ్ బాదావత్ సరోజ రవి నాయక్ వారి వెంట వార్డు సభ్యులు వాంకుడోత్ కళ్యాణ్, బాదావత్ చందు, ఆడెపు వెంకటేశ్వర్లు, కొమరాజు జగదీష్, రామసాని రాంరెడ్డి, రామగిరి శీను, నందిపాటి సాయి, నరేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



**డిసెంబర్ 28 (సీ కే న్యూస్) చేగుంట:**ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన వివరాల ప్రకారం, చేగుంట మండలంలో చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం.. కర్నాల పల్లి గ్రామానికి చెందిన సంగు శ్రీశైలం వయస్సు (32) కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు.
శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సమయంలో ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అతని అన్న సంగు కొమరయ్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## లింగరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి పెయింటింగ్ వేయించిన గ్రామ సర్పంచ్.

సర్పంచ్ బొడిగ లింగస్వామి.




**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 28.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న లింగరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి నూతన సర్పంచిగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొడిగ లింగస్వామి. గ్రామపంచాయతీ కార్యాలయాని కి పెయింటింగ్ వేయించినారు.

## టీన్ తెలంగాణ ప్రీతిని సత్కరించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**ఇటీవల జైపూర్ లో జరిగిన టీన్ ఫైనల్ పోటీలలో ఇన్ తెలంగాణగా నిలిచిన భద్రాచలం చిన్నారి ప్రీతి యాదవుని దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ టీన్ తెలంగాణగా భద్రాచలం చిన్నారి నిలవడం ఈ ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. ప్రీతి చిన్న వయసు నుండే మోడలింగ్ పై ఆసక్తితో రాణిస్తూ ఆదివారం రాష్ట్రం లోనే ప్రత్యేకంగా నిలిచారని అన్నారు. ఆడపిల్లలను ప్రోత్సహిస్తే ప్రతి రంగంలో రాణిస్తారు అనటానికి ప్రీతీ యాదవ్ ఒక ప్రత్యేక నిదర్శనమని పూజల లక్ష్మి స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో కొంతమంది సెలబ్రిటీలు ఆడపిల్లల దుస్తులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అటువంటి వారికి ప్రీతి లాంటి చిన్నారులే సరైన సమాధానమని అన్నారు. ఈ సమాజంలో యువకులకు ఎంత అయితే స్వేచ్ఛ ఉంటుందో యువతులకు సైతం అదే స్వేచ్ఛను రాజ్యాంగం కల్పించిందని అటువంటి స్వేచ్ఛని హరించే హక్కు ఏ ఒక్కరికి ఉండదని అన్నారు. ఆడపిల్లలను స్వేచ్ఛాయుతమైన వాతావరణం లో ఎదగనివ్వాలని కోరారు. అతి చిన్న వయసులోనే ఉత్తమ ఘనత సాధించి భద్రాచలం పట్టణానికి పేరు తీసుకువచ్చిన ప్రీతిని నేటి తరం బాలికలు యువతులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతల రక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామని ఎక్కడైనా యువతులుగాని బాలికలు గాని వేధింపులకు గురైతే వెంటనే దిశ వారి తరఫున పోరాటాలు నిర్వహిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు సీతాలక్ష్మి తో పాటు దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## గోదావరి నది తీరం వద్ద ఘనంగా ఏరు ఉత్సవాల సాంస్కృతిక కార్యక్రమాలు..





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 28,**ఏరు ఉత్సవాలలో భాగంగా గోదావరి నది తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను, పర్యాటకు లను విశేషంగా ఆకట్టుకున్నాయి. నదీ తీరమంతా పండుగ వాతావరణంతో కళకళలాడగా, సంప్రదాయ అలంకరణలు, రంగురంగుల దీపాల వెలుగులు, కళా వేదికల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. గోదావరి ప్రవాహం నడుమ సాంస్కృతిక సుగంధం పరిమళించడం తో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించాయి. శాస్త్రీయ నృత్యాల సమ్మేళనం తో సాగిన ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, ప్రతి నృత్య రూపం తన ప్రత్యేకతతో ఆకట్టుకుంది. గోదావరి నది ప్రవాహానికి తాళం వేసినట్లుగా సాగిన నృత్యాలు భక్తి, ఆనందం, ఉత్సాహాన్ని ఏకకాలంలో కలిగిస్తూ ఉత్సవాలకు ప్రత్యేక వైభవాన్ని చేకూర్చాయి. కళలు, సంస్కృతి, ప్రకృతి సమన్వయంతో నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఏరు ఉత్సవాల ముఖ్య ఉద్దేశ్యాన్ని మరింత బలపరుస్తూ, నది ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ఈ కార్యక్రమాలు ఏరు ఉత్సవాలను ప్రజల హృదయాల్లో నిలిచిపోయే, మరపురాని అనుభూతిగా మలిచాయని సందర్శకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.
ఈ ఏరు ఉత్సవాల్లో భాగంగా గోదావరి నది తీరాన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్....

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

### నేలపట్ల ప్రజాప్రతినిధులకు తుంబూరు దయాకర్‌రెడ్డి దిశానిర్దేశం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రజలు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా, గ్రామాభివృద్ధే పరమావధిగా నూతన ప్రజాప్రతినిధులు పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన నూతన ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఘన విజయం సాధించిన సర్పంచ్ నూకల శోభన్‌బాబు, ఉపసర్పంచ్ తుడుం శ్రీనివాసరావు, వార్డు సభ్యురాలు దుంపల వసంతకు దయాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ముగిశాయని, ఇకపై గ్రామంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మంత్రి పొంగులేటి సహకారంతో నేలపట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండ్యాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, నాయకులు జాల శోభన్‌బాబు, వార నాగరాజు, పాలపాటి కాంతారావు, తుడుం క్రాంతికుమార్, నూకల పూర్ణచంద్రరావు, తుడుం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదిరేకుల గ్రామం నూతన సర్పంచ్ బి కవిత కరుణాకర్ రెడ్డికి సన్మానం



### పాల్గొన్న కేశంపేట్ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి

**సి కే న్యూస్ షాద్ నగర్:డిసెంబర్ 28:**కేశంపేట్ మండలంలోని తొమ్మిదిరేకుల గ్రామం నూతన సర్పంచ్ బి కవిత కరుణాకర్ రెడ్డి వారు నిర్వహించిన గెలుపు దావత్ లో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంస్థతో మమేకం కొలువుకు జయం



అకడమిక్ ప్రతిభ, అత్యున్నత సాంకేతిక నైపుణ్యాలు ఉన్నంత మాత్రాన కార్పొరేట్ కొలువులు ఖాయం కావు. ఆ సంస్థలు నిర్వహించే ఇంటర్వ్యూల్లో విజయవంతమైతేనే ఉద్యోగ నియామక పత్రం చేతికందుతుంది. యాజమాన్యాలు ఎలాంటి నిర్దేశిత ఫలితాలు ఆశిస్తున్నాయో గ్రహించినవారే ఉద్యోగ వేటలో విజయవంతమవుతున్నారు. అందువల్ల సంస్థలు ఎలాంటి నైపుణ్యాలు ఆశిస్తాయో అవగాహన పెంచుకోవడం ఎంతో ముఖ్యం.

ప్రాంగణ నియామకాల్లో కొద్ది మందే విజయవంతమవుతున్నారు. పలు విద్యా సంస్థల్లో ఇంటర్వ్యూ నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నప్పటికీ ఈ అంశాలు కార్పొరేట్ కంపెనీల అంచనాలను అందుకోలేకపోతున్నాయి. కళాశాలలో చెప్పని వాటిపైనా విద్యార్థి అవగాహన పెంచుకుంటేనే ఇంటర్వ్యూలో విజయం సొంతమవుతుంది.

**పరిశోధన**

డేటా అనలిటిక్స్ అదనపు విద్యార్హతగా ఉన్న నరేష్ ఒక బహుళ జాతి కార్పొరేట్ సంస్థ నిర్వహించే క్యాంపస్ ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. అతడి సాంకేతిక నైపుణ్యాలతో సంతృప్తి చెందిన ఇంటర్వ్యూ ప్యానెల్ ఉద్యోగానికి ఎంపిక చేసుకునే ముందు 'మా సంస్థలో ఎందుకు చేరాలనుకుంటున్నారని' అడిగింది. పర్యావరణ అనుకూల సాంకేతిక నైపుణ్యాలపై ఆ సంస్థ పనిచేస్తుందని చెప్పాడు. డేటా అనలిటిక్స్‌లో అదనపు సాంకేతిక నైపుణ్యాలు సంస్థకు ఎలాంటి విలువ చేకూర్చగలడో గణాంకాలతో ప్యానల్‌కు స్పష్టంగా అతడు వివరించాడు. ఈ ప్రక్రియలో భాగమైతే సంస్థకూ, తనకూ పరస్పర ప్రయోజనం, అభివృద్ధి ఉంటుందని ప్యానల్‌ను మెప్పించి ఉద్యోగం సాధించాడు. ఉద్యోగార్థులు రెజ్యూమెలో పొందుపరిచిన అంశాలపైనే ప్యానల్ దృష్టి ఉంటుందనే భావనతో ఇంటర్వ్యూకు సన్నద్ధమవుతారు. బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగం ఆశించేవారికి ఆ సంస్థ మిషన్, విజన్, అందించే వస్తు సేవలు, ఆ సంస్థకున్న మార్కెటింగ్ లాంటి అదనపు అంశాలపై అవగాహన ఉండాలి. దీంతో ఎంపిక కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. 'మా సంస్థలో ఉద్యోగంలో చేరడానికి ఆకర్షించిన అంశాలేమిటని' అడిగే ప్రశ్నకు ఒక సాధారణ అభ్యర్థి మీ సంస్థ మంచిది, వేతనాలు బాగుంటాయి, ప్రోగ్రెసివ్ కెరియర్ కోసం మీ సంస్థలో ఉద్యోగంలో చేరాలనుకుంటున్నానని అంటాడు. అదే వృత్తి పరమైన పరిణతి కలిగినవారైతే సంస్థ సాధించిన విజయాలు, ప్రస్తుత మార్కెట్ స్థితిగతులు, అక్కడి పని సంస్కృతి ఆకర్షించాయని, తన సేవలు సంస్థకు ఎలా ఉపయోగపడగలవో అనుసంధానించి, వాస్తవ సమాచారంతో మాట్లాడతారు. ఇలాంటి వారిని భవిష్యత్తు నాయకుడిగా కార్పొరేట్ సంస్థలు భావిస్తాయి. కళాశాలల్లో విద్యార్థులకు ఇలాంటి అంశాలపై శిక్షణ ఉండదు. అందరికంటే భిన్నంగా ఉండాలంటే పలు అంశాలపై అవగాహన పెంచుకోవాలి.

**అతి విశ్వాసం**

అకడమిక్‌గా మంచి పనితీరుతో, కాలేజీలో ప్రతి కార్యక్రమంలోనూ భాగమై, వేగంగా చొచ్చుకుపోయే స్వభావం ఉన్న మహేష్ ఒక బహుళజాతి సంస్థ క్యాంపస్ ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. ప్యానల్ సభ్యుడు ప్రశ్న ముగించక ముందే 'ఇది చాలా సులభం సర్, నేను ఈ పనిని సెకండ్ ఇయర్ లోనే చేసేశాను' అంటూ సమాధానమిచ్చాడు. ప్రశ్నను పూర్తిగా అర్థం చేసుకోకుండా, ఇంటర్వ్యూ ప్యానెల్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా, తనకు తెలిసిన అన్ని నైపుణ్యాలనూ ప్రదర్శించే ప్రయత్నం చేశాడు. అతి విశ్వాసం, అసహన ప్రవర్తన, ఆధిపత్య స్వభావం నచ్చని ఇంటర్వ్యూ ప్యానెల్ మహేష్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించింది.

ఉద్యోగార్థుల్లోని సాంకేతిక నైపుణ్యాలతో పాటు మనోవైఖరి, ఇతర ప్రవర్తనలనూ కార్పొరేట్ సంస్థలు పరిగణనలోకి తీసుకుంటాయని గ్రహించాలి.

**అనుసంధానం**

ఒక పేరున్న బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ చదివి అకడమిక్‌గా మంచి ప్రతిభ ఉన్న శ్రీనివాస్ ఒక తయారీరంగ సంస్థ నిర్వహించే క్యాంపస్ ఇంటర్వ్యూకు హాజరయ్యాడు. ఉద్యోగుల వలసలు (అట్రిషన్) గురించి ప్రాజెక్ట్ చేసినట్లు రెజ్యూమెలో పేర్కొన్నాడు. ఆ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం, అది పూర్తయిన తర్వాత పరిశీలించిన అంశాలు, ఉద్యోగుల వలసలు అరికట్టడానికి ఇచ్చిన సలహాలు, సూచనలు, చర్చిస్తూ ఆ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇంటర్వ్యూలో అడిగారు. వాటిని అర్థం చేసుకోలేని శ్రీనివాస్ ఆ ప్రశ్నల గురించి మాట్లాడకుండా.. ప్రాజెక్టు బాగా జరిగిందని, ఆ సబ్జెక్టులో మంచి మార్కులూ వచ్చాయని, ఇదిగో చూడండంటూ పొంతనలేని సమాధానాలిచ్చాడు. దీంతో అతను ప్రాజెక్టుకు కనెక్ట్ కాలేదని ఇంటర్వ్యూ ప్యానెల్ గ్రహించింది. ఈ ఉద్యోగానికి సరిపోడని, వృత్తి పట్ల నిబద్ధత లేదని భావించి అతడి అభ్యర్థిత్వాన్ని తిరస్కరించింది. ఏదైనా ప్రాజెక్టు తీసుకోవడానికి దారి తీసిన కారణాలు, ఎదుర్కొన్న సవాళ్లు, నేర్చుకున్న పాఠాలు వీటిని చెప్పాలి. అలాగే ఆ ప్రాజెక్టును ఇంటర్వ్యూకు హాజరైన సంస్థ వ్యాపార పరిస్థితులకు కనెక్ట్ చేసి, మాట్లాడగలిగే సామర్థ్యం ఉండాలి. ఇలాంటి వారికి కార్పొరేట్ సంస్థలు ఎంపికలో ప్రాధాన్యమిస్తాయి.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది.

అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# దురంధర్ 'బాహుబలి 2'ని టచ్ చేయగలడా?



కావ్య థాపర్ పర్పుల్ చీరలో మెస్మరైజ్ చేసింది




ప్రపంచవ్యాప్త ఆదరణతో దంగల్, బాహుబలి 2 అసాధారణ రికార్డులను అందుకున్న సంగతి తెలిసిందే. దంగల్ చిత్రం దాదాపు 2000 కోట్లు ప్రపంచవ్యాప్తంగా వసూలు చేయగా, బాహుబలి 2 చిత్రం 1788 కోట్లు వసూలు చేసింది. ఈ రెండు సినిమాల తర్వాత -పుష్ప 2- ఆ స్థాయి వసూళ్లను అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 1742 కోట్లు వసూలు చేసింది. ఆ మేరకు ప్రఖ్యాత శాక్ నిల్క్ బాక్సాఫీస్ వివరాలను ధృవీకరించింది. ఇప్పుడు ఆ మూడు సినిమాల రికార్డులను దురంధర్ బ్రేక్ చేయగలడా? అంటే.. దాని కోసం ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా -ధురంధర్- ఇప్పటికే రికార్డుల్లోకెక్కింది. విడుదలైన మూడు వారాల తర్వాత కూడా బాక్సాఫీస్ వద్ద అసాధారణ వసూళ్లను సాధిస్తూ, పలు రికార్డులను అధిగమించింది. ఈ ఏడాది బెస్ట్ హిట్స్ చావా, కాంతార చాప్టర్ 1 రికార్డుల్ని బ్రేక్ చేసిన ఈ చిత్రం 1000 కోట్ల క్లబ్ లో చేరింది. విడుదలైన నాలుగో శుక్రవారం 23కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం కాగా, కేవలం 22 రోజుల్లో -దురంధర్- 1000 కోట్ల క్లబ్ ని అందుకుంది. వరల్డ్ వైడ్ వసూళ్లతో ఆల్ టైమ్ టాప్ 10లో చేరింది.అయితే దురంధర్ లైఫ్ టైమ్ కలెక్షన్లలో పఠాన్, జవాన్ రికార్డులను కూడా చెరిపేస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద సుమారు1100 కోట్లు వసూలు చేసాయి. గల్ఫ్ లో నిషేధానికి గురైనా కానీ, దురంధర్ భారతదేశం సహా ఇండియన్ డయా స్పోరాలో అద్భుత వసూళ్లను సాధించింది. ధురంధర్ ఇతర భారతీయ భాషలలో డబ్బింగ్ వెర్షన్ విడుదల కాకపోయినా ఈ స్థాయి వసూళ్లను సాధించడం ఒక సంచలనం . ఇక జవాన్, పఠాన్ రికార్డులను అధిగమిస్తే -దంగల్- తర్వాత అతి పెద్ద బాలీవుడ్ హిట్ సినిమాగా దురంధర్ రికార్డులకెక్కుతుంది.

ప్రస్తుతం దురంధర్ దూకుడు చూస్తుంటే, ఈ సినిమా సునాయాసంగా 1200కోట్ల క్లబ్ లో చేరుతుందని అంచనా వేస్తున్నారు. మునుముందు సంక్రాంతికి భారీ సినిమాలు విడుదలకు వస్తున్నాయి గనుక, దురంధర్ దూకుడుకి బ్రేక్ పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. రణ్ వీర్ సింగ్ సినిమా ఇంత పెద్ద విజయం సాధించినా కానీ, బాలీవుడ్ ప్రముఖ హీరోల నుంచి కానీ, ప్రముఖ దర్శకుల నుంచి కానీ ఇప్పటివరకూ ఎలాంటి కాంప్లిమెంట్ లేకపోవడం ఆశ్చర్యపరుస్తోంది.



సాక్షి మాలిక్ యొక్క ఆగష్టు ఇప్పటి వరకు

## వేటకు సిద్ధమైన 'మన శంకరవరప్రసాద్ గారు'




సంక్రాంతి రేసులో మెగాస్టార్ చిరంజీవి జోరు పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' (మీా+) సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్ స్పీడ్ పెంచిన చిత్ర యూనిట్, లేటెస్ట్ గా ఓవర్సీస్ ప్రేక్షకులకు అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది. అమెరికాలో ఈ సినిమా బుకింగ్స్ ను అధికారికంగా ఓపెన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా యుఎస్ ప్రీమియర్స్ జనవరి 11న చాలా గ్రాండ్ గా జరగనున్నాయి. సంక్రాంతి పండుగకు ముందే బాక్సాఫీస్ జాతర మొదలుపెట్టాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. సరిగ్గా పండగ మూడ్ ని సెట్ చేసేలా ఈ ప్రీమియర్స్ ను ప్లాన్ చేశారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సరిగామ సినిమాస్ ఈ చిత్రాన్ని ఓవర్సీస్ లో భారీ ఎత్తున రిలీజ్ చేస్తోంది.లేటెస్ట్ గా వదిలిన పోస్టర్ లో చిరు లుక్ ఫ్యాన్స్ కు గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఫార్మల్ సూట్ వేసుకుని, చేతిలో పెద్ద గన్ పట్టుకుని ఏదో టార్గెట్ వైపు వెళ్తున్నట్లు ఉన్న చిరంజీవి స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. “మన శంకరవరప్రసాద్ గారు.. పండగకి వస్తున్నారు“ అంటూ పోస్టర్ పై ఉన్న క్యాప్షన్ సినిమాపై నమ్మకాన్ని మరింత పెంచుతోంది.

అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, చిరంజీవి మాస్ ఇమేజ్, కామెడీ టైమింగ్ కలిస్తే అవుట్ పుట్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరు నుంచి వస్తున్న పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ కావడంతో ట్రేడ్ వర్గాల్లో కూడా ఈ సినిమాపై మంచి బజ్ ఉంది. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు.

భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఆల్బమ్ ఇప్పటికే మాస్ ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ఇప్పుడు ఓవర్సీస్ బుకింగ్స్ ఓపెన్ అవ్వడంతో రికార్డుల వేట మొదలైనట్లే. జనవరి 11న ప్రీమియర్స్ తోనే సినిమా రేంజ్ ఏంటో తెలిసిపోతుంది. మెగాస్టార్ బాక్సాఫీస్ స్టామినాను మరోసారి చూసేందుకు ఫ్యాన్స్ ఈగర్ గా ద వెయిట్ చేస్తున్నారు. మొత్తానికి ఈసారి సంక్రాంతి పోరు రసవత్తరంగా మారింది. తనదైన స్టైల్, స్వాగ్ తో చిరు మరోసారి బాక్సాఫీస్ ను షేక్ చేయడానికి రెడీ అయ్యారు. చూడాలి మరి, ఈ 'మన శంకరవరప్రసాద్ గారు' సంక్రాంతి విన్నర్ గా నిలిచి ఎలాంటి రికార్డులు సృష్టిస్తారో.